విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 11, నవంబర్ 2022

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసనలు

విశాలాంధ్ర-డోన్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11,12 తేదీల్లో విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నరేంద్ర మోడీ గో బ్యాక్ అని నిరసన వ్యక్తం చేయాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల జిల్లాలో సీపీఐ ,ఏఐటీయూసీ శ్రేణులు పీఎం గో బ్యాక్ అని నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించాలని సీపీఐ, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు వి.సుంకయ్య,రాధకృష్ణలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రత్యేక ప్యాకేజీ విశాఖ రైల్వే జోన్ సమస్యలు పరిష్కారం చేయకుండా కంపెనీలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్తూ వారికి ఊడిగం చేస్తూ నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటన చేసే నైతిక హక్కు లేదని వారు విమర్శించారు. దాదాపు రెండు లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదాని కంపెనీకి అమ్మి వేయడం సిగ్గుచేటన్నారు. సంవత్సర కాలంగా కార్మికులు ఆందోళన చేస్తున్న వారి సమస్యకు పరిష్కారం చెప్పకుండా విశాఖపట్నం పర్యటన చేయడం మంచిది కాదని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్

ప్రైవేటీకరణను వ్యతిరేకించే అంశంపై మద్దతు ఇస్తూ ఆ సమస్యలు పట్టించుకోకుండా మళ్ళీ ప్రధానమంత్రిని విశాఖపట్నం పిలిచి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తరానికి నిదర్శనమన్నారు. ప్రజలు వ్యతిరేకించాలని నరేంద్ర మోడీ పర్యటన వల్ల రాష్ట్రానికి ఎలాంటి లాభం లేదని కావున జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు :రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహానంది అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహశీల్దార్ పద్మావతికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు 2018 మెనూ ప్రకారం కాకుండా 2022 మెనూ ప్రకారం విద్యార్థులకు అమలు చేయాలని అదేవిధంగా హాస్టల్లో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు

భర్తీ చేయాలన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు దినేష్ ,వినోద్ కుమార్,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

50వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలోని 16,19 వార్డులో గడవగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికి కౌన్సిలర్ విజయ్ చౌదరి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ కేక్ కట్ చేసి బాణసంచతో సంభారాలు నిర్వహించారు. గడపగడపకు దగ్గరికి వెళ్ళి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రభుత్వ

పథకాల గురించి వివరిస్తూ శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ముందుకు సాగారు.గడవ గడప మన ప్రభుత్వ కార్యక్రమం 50 రోజు కొనసాగుతున్న సందర్భంగా 18 వ వార్డు స్కూలు పిల్లలు కేరింతల నడుమన ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పిల్లలతో ఎమ్మెల్యే మన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి వలు కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని మన పిల్లలకు ఏదైనా ఆస్తిస్తున్నామంటే అది ఒక చదువు మాత్రమే తెలియజేశారు. ఎమ్మెల్యే శిల్పాకు స్కూలు ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు రషీద్, వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు ప్రకాష్, రంగస్వామి, సుల్తాన్, యునుస్, షేక్షావలి, వైసిపి నాయకులు అంజాద్ అలీ, పువ్వాడి భాస్కర్, రాజామోహన్ రెడ్డి, గౌస్ లాజం, కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్సై, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అప్రమత్తం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : విద్యుత్ సరఫరా లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎడి మధు సూధన్ రెడ్డి గురువారం తమ సిబ్బందికి సూచనలు, సలహాలు తెలిపారు. ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్స్ పాడైపోయినా, పోల్స్ డామేజ్ సమస్యలు,11 కెవి వైర్లో లోపాలు వంటి వాటిపై వెను వెంటనే కార్యాలయంలో తెలియజేసి,ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని,విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు రైతు సోదరులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏడి సిబ్బందికి తెలిపారు.ఈ సమావేశంలో విద్యుత్ ఎఈ లు శ్రీనివాసులు,వలి, సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రాక్ష గుట్ట నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమిస్తాం

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణంలోని రుద్రాక్ష గుట్ట లబ్ధిదారులైన నిరుపేదలకు పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమిస్తామని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హెచ్చరించారు. గురువారం నక్కి రామన్న భవన్ లో పట్టణ సమితి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రంగనాయుడు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ లు మాట్లాడుతూ డోన్ పట్టణంలోని నిరుపేదలు అద్దె ఇళ్లలో నివసించలేక ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో రుద్రాక్ష గుట్టలో 2000 సంవత్సరం నుండి స్థలాలు కేటాయించాలని అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు.15 సంవత్సరాల గడుస్తున్న రాష్ట్రంలో ఐదు మంది ముఖ్యమంత్రులు పరిపాలన కొనసాగించినప్పటికీ నేటి కూడా ఇళ్ల స్థలాల కేటాయించలేదన్నారు. 2009 సంవత్సరంలో ఎన్నికల ముందు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి , ఆనాటి రాష్ట్ర ఆర్థిక మంత్రి కే రోశయ్య పార్లమెంటు సభ్యుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి పేర్లతో రుద్రాక్షగుట్టలో 3400 మంది పట్టాలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి చేతులమీదుగా కొంతమందికి పట్టాలు ఇచ్చారన్నారు. అయితే ఇక్కడ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అధికారం అడ్డం పెట్టుకొని పేదలేసుకున్నటువంటి బేస్ మతాలను నేలమట్టం చేసి ఇక్కడ గురుకుల

రెసిడెన్షియల్ పాఠశాల కడతామని పోలీస్ యంత్రాంగాన్ని పెట్టి రెవెన్యూ అధికారులతో సీపీఐ నాయకుల మీద పేదల పక్షాన పోరాటం చేస్తున్న వంటి నాయకులు మీద కేసులు నమోదు చేస్తూ ఈ నిరుపేదలకు ఇల్లు ఇవ్వకూడదని ఉద్దేశంతో పోలీసులతో దౌర్జన్యంగా పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అక్రమంగా కేసులు కు భయపడేది లేదని రుద్రాక్ష గుట్ట లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డోను మండల కార్యదర్శి పులి శేఖర్ ,పట్టణ కార్యదర్శి నారాయణ ,ప్యాపిలి మండల కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు సుగుణమ్మ ,ప్రజా సంఘ నాయకులు అబ్బాస్, పుల్లయ్య, రణత్ యాదవ్, రామ్మోహన్ ,ప్రతాప్ పాల్గొన్నారు

26వ రాష్ట్రస్థాయి పోటీలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర సెపక్తక్రా సంఘం, నంద్యాల జిల్లా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 12,13 వ తేదీలలో ఆళ్లగడ్డలో 26వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల సెపక్ తక్రా పోటీలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సెపక్తక్రా పోటీలకు రాష్ట్రంలోని 13జిల్లాల నుండి సుమారు 250 మంది క్రీడాకారులు,20 మంది అధికారులు పాల్గొంటున్నట్టు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే పోటీలకు కావలసిన అన్ని ఏర్పాట్లను నిర్వాహణ కమిటీ సిద్ధం చేస్తుందన్నారు. పోటీల నిర్వహణకు నాలుగు కోర్టులు సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఇతర ప్రాంతాల నుండి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలను నిర్వహణ కమిటీ దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆళ్లగడ్డ లోని ప్రజ్ఞ విద్యాసంస్థలలో వసతిని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు లీకం నాకౌట్ పద్ధతుల్లో జరుగుతాయని, ఈ టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేస్తారని తెలియజేశారు. జూనియర్ రాష్ట్ర జట్లు డిసెంబర్ 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు పాట్నాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-పగిద్యాల: మండల కేంద్రమైన పగిదాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పది సంవత్సరములు విధులు నిర్వహించి ఇటీవలే బదిలీ అయిన ఉపాధ్యాయురాలు సునందుకు బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య, బుద్ధులు నేర్పుతూ అంకితభావంతో విధులు నిర్వర్తించారని ఆమె సేవలను ఆయన కొనియాడారు. ఎంఈఓ సుభాను, సీనియర్ ఉపాధ్యాయులు రషీద్ మియా, మోదిన్ నాయక్, క్రీడా పీతాంబ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగలు మరువలేనివి

విశాలాంధ్ర-రుద్రవరం : అటవీ అమరవీరుల త్యాగఫలం ఎప్పటికీ మరువలేనిదని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. గురువారం స్థానిక అటవీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. రేంజ్ అధికారి మాట్లాడుతూ అటవీ సంరక్షణ విధి నిర్వహణలో ఎంతోమంది అటవీ అధికారులు అమరులయ్యారన్నారు .వారి త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని వివిధ సందర్భాలలో విధి నిర్వహణలో అసువులు బాసిన (ప్రాణాలు అర్పించిన) అటవీ అమరవీరులను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ వారికి మేమున్నామనే భరోసా ఇవ్వడం జరిగింది.అహెూబిలం డిప్యూటీ రేంజ్ అధికారి ముర్తుజావలి, రుద్రవరం సెక్షన్ అధికారి నాగరాజు, ఢీ వనిపెంట సెక్షన్ అధికారి కిషోర్,నూతన నార్త్ సెక్షన్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆలమూరు సెక్షన్ అధికారి ముక్తర్ భాష,పలువురు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

టయోటా సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఆర్టీఓ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఆటో నగర్ నందు ప్రజలకు అందుబాటులో ఉండేలా నూతన టోయోట సర్వీస్ సెంటర్ ను ఆర్టీఓ నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కేంద్ర కమిటీ సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ప్రారంభించారు. సర్వీస్ సెంటర్ నిర్వాహకులు వెంకట్ మాట్లాడుతూ నంద్యాలలో రెండు సంవత్సరాల క్రితం ప్రేమ్ సాయి మోటార్స్ పేరుతో సర్వీస్ సెంటర్ ప్రారంభించామని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. టయోటా సర్వీస్ సెంటర్ తమకు దక్కడం ఆనందంగా ఉందన్నారు. కర్నూల్ కి పోకుండా ఇక్కడనే కార్ యజమానులు సర్వీస్ ను ఉపయోగించుకోవాలని మేనేజర్ వెంకట్ కోరారు.షోరూం వాహనాలన్నీ కూడా అన్ని రకాల సర్వీస్ అందిస్తామని ఆయన తెలిపారు. ప్రసాద్ రెడ్డి, ఆటోనగర్ అధ్యక్షులు జాకీర్,మాజీ కౌన్సిలర్ జాకీర్, ప్రముఖులు పాల్గొన్నారు.

కాలనీలో నిర్మాణాలు వేగవంతం చేద్దాం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు మండల స్థాయి టీం అధికారులతో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హౌసింగ్ డిఈ నాగరాజు తెలిపారు. గురువారం మండలంలోని అల్లూరు గ్రామంలో జగనన్న లేఅవుట్ కాలనీ పరిశీలించి మాట్లాడారు. ఈ కాలనీలో 23 మందికి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజవర్గంలో 96 జగనన్న లేఅవుట్ కాలనీలలో 3426 మంది లబ్ధిదారులను గృహ నిర్మాణం పథకం కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 90 లేఅవుట్లలో లబ్ధిదారులు నిర్మాణం పనులు ప్రారంభించారని, మిగిలిన 6 లేఔట్లలో నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులతో పాటు ఎంపీడీవో, తహసిల్దార్, హౌసింగ్ ఏఈ, ఏపిఎం, పిఆర్ఏఈలతో సమన్వయ కమిటీగా ఏర్పడి జగనన్న కాలనీ సందర్శించి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-రుద్రవరం : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతోందని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లోని కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాలలో రూ 99.20 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన పాఠశాల అదనపు గదులను ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య పట్ల శ్రద్ధ చూపడంతో 6వ స్థానంలో ఉన్న మనము కేరళ తోపాటు మన రాష్ట్రము భారత దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో మొదటి స్థానంలో నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకుడు గంధం రాఘవరెడ్డి, తహసిల్దారు వెంకట శివ,ఎంపీడీవో మధు సూదనరెడ్డి,ఎంఈఓ వెంకటరామిరెడ్డి,ఎంపీపీ బాలస్వామి,సర్పంచ్ బైరి విజయలక్ష్మి,పాఠశాల హెచ్ ఎం శ్రీనివా సరెడ్డి,పాఠశాల చైర్మన్ బ్రహ్మయ్య,వైఎస్ఆర్సిపి నాయకులు,తిమ్మయ్య,పుల్లయ్య, జాకీం హుస్సేన్,శంకర్,అధికారులు,నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

విశాలాంధ్ర-చాగలమర్రి: పట్టణం లోని ఉపాధి హామీ పథకం కింద సాగు చేసిన మునగ రైతులకు ఉద్యాన శాఖ అధికారి నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మునగలో రైతులు ఎదుర్కొంటున్న కాండం తొలిచే పురుగు,ఆకులు, పూతను ఆశించే పురుగు, పండు ఈగ,వేరుకుళ్ళ తదితర తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఉపాధిహామీ ప్లాంటేషన్ సూపర్వైజర్ రషీద్, ఏపీవోనిర్మల,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నామని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. గురువారం గడవ గడపకు మన ప్రభుత్వం పట్టణంలోని ఎనిమిదో వార్డు, మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆయా ప్రాంతాలలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం ద్వారా ఈ మూడు సంవత్సరాల కాలంలో గడపదారునికి అందిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు గురించి వివరిస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలకు భరోసా కల్పిస్తూ ఇంటింటికి తిరిగారు.ఈ కార్యక్రమంలో నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్ రెడ్డి,ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్,కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఎంపిడివో సుబ్బారెడ్డి, మున్సిపల్

కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రనాథ్ రెడ్డి, ఇన్స్పెక్టర్ బాలస్వామి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, మౌలాలి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను వైకాపా ప్రభుత్వం అందిస్తున్నదని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అబ్దుల్లాపురం, కోరుమాన్ పల్లి గ్రామాలలో మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, సర్పంచ్ ఎస్ వి నారాయణ రెడ్డి లతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాటసాని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకొని అర్హులై ఉండి పథకాలు అందని వారు ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. వైకాపా నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డి,పెద్దిరెడ్డి,రామ సుబ్బారెడ్డి,పులి ప్రకాశ్ రెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి,రామకృష్ణారెడ్డి,ఓబయ్య,శివారెడ్డి,కొండయ్య,రాజారెడ్డి,విజయ్, లాయర్ మహేశ్వర్ రెడ్డి,ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, నీలం సంజీవ్ కుమార్ రెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి,జయ రామ కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

రైతులకు సమృద్ధిగా సాగు నీరు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని వణికందిన్నె, గుంపురమానుదిన్నే గ్రామాల మధ్య గల ఊట కాలువ,పిల్లకాలువ,లను గుంపుమాన్దిన్నే గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రక్షాళన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సాగునీటికి ఉపయోగపడు తున్న ఈ కాలువలు ముల్లపదలు,పిచ్చి మొక్కలు అధికమై సాగునీటికి అడ్డంకిగా మారాయని రైతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్సేన్ రెడ్డి మరియు నరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సమస్యను ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మరియు శాసనసభ్యులు గంగుల భిజేంద్రా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు రైతు సమస్యలపై తక్షణమే స్పందించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ నరసింహ రెడ్డి,హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఉన్నటువంటి కాలువ లను

ముల్ల కంపను,పిచ్చి మొక్కలను పేరుకుపోయిన అడ్డంకులను జెసిబి యంత్రాల సహాయంతో తొలగించారు. సుమారు నాలుగు గ్రామాల రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని పంటలకు నీరు ఆటంకం లేకుండా ప్రవహిస్తుందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

వార్డు మెంబర్ కూడా గెలవని నీవా అభివృద్ధి గురించి మాట్లాడేది

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : వార్డు మెంబెర్ కూడా గెలవకుండా,నాటు సారా అమ్మి వచ్చిన నీవా రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన చేసే అభివృద్ధి పనుల గురించి మాట్లాడేది అంటూ నగర పంచాయతీ చైర్మన్ సి. హెచ్.చలం రెడ్డి గురువారం వైసీపీ కార్యాలయంలో పత్రికా విలేకర్ల సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి మన్నే సుబ్బా రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమానికి 15,16,17 వార్డుల్లో పర్యటించి కందకం,బేగరు పేట తదితర కాలనీల్లో రోడ్లు,అభివృద్ధి పై సుబ్బా రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ధీటుగా చైర్మన్ చలం రెడ్డిస్పందించారు .అభివృద్ధి కి మారు పేరు బుగ్గన అని,మీలాగ అభివృద్ధి అంటూ నీరు,చెట్టు కార్యక్రమంలో దోపిడీ చేయలేదని,330 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచి నీటి పథకం తొందర్లోనే పూర్తి చేసి అందించబోతున్నామని,కాలనీలలో పైపు లైన్ వేసే పని ఉన్నందున రోడ్లు వేయలేదని, మండలాన్ని విద్యా హబ్ చేసిన ఘనత బుగ్గనదే అని,వెల్దుర్తి నుండి బేతంచెర్లకు డబుల్ లైన్, సోమయాజుల పల్లె నుండి డోన్ కు జాతీయ రహదారి,సీతారామా పురం మెట్ట నుండి గ్రామంలోకి డబుల్ సిసి రోడ్డు, ముద్దవరం నుండి

ముసలాయి చెరువుకు రోడ్డు,హెచ్. కొట్టాల నుండి ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవస్థానంకు రోడ్డు,రంగాపురం నుండి మద్దిలేటి స్వామి దేవస్థానంకు డబుల్ రోడ్డు,ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు అడ్రస్ బుగ్గన అని,అభివృద్ధి పై చర్చించేందుకు నీ స్థాయి నేను చాలు,వేదిక చెప్పు వస్తానంటూ సవాలు విసిరాడు.సుబ్బారెడ్డి నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన బుద్ధి చెబుతాంఅంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ చింతా నాగిరెడ్డి,మధు,దస్తగిరి, నిరంజన్,నాయకులు ముర్తుజావలి,రామచంద్రుడు,కిరణ్,నక్క రవి, రామ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బనగానపల్లె మండల తహసిల్దర్ రామకృష్ణకి బనగానపల్లె ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ కార్యదర్శి యన్.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో 2018 మెనూ రద్దుచేసి పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా 2022 మెనూను తక్షణమే అమలుచే యాలని పేర్కొన్నారు.వసతి గృహాలలో ఖాళీగా ఉన్నటువంటి కుక్, కమాటీ,వాచ్మెన్ల పోస్టులను,వార్డెన్ల పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఏఐఎస్ఎఫ్ నాయకులు అజాయ్,ఉపేంద్ర,మహేష్ పాల్గొన్నారు.

నారా లోకేష్ ని కలిసిన పోలూరు బ్రదర్స్

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను గురువారం గుంటూరులోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పోలూరు బ్రదర్స్ కలిశారు.ఈ కలయిక లో బేతంచెర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి,టీడీపీ విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మీకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని,సుదీర్ఘంగా కార్యకలాపాల పై చర్చ జరిగిందని,పార్టీ కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు నాయకునికి ప్రాధాన్యత ఉంటుందని,ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి ధర్మవరం సుబ్బారెడ్డిని గెలిపించుకొని రావాలని లోకేష్ ఆదేశించినట్లు పోలూరు బ్రదర్స్ తెలిపారు.లోకేష్ ను కలిసిన వారిలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి,6 వ వార్డు టీడీపీ ఇంచార్జి పోలూరు రాఘవ రెడ్డి,కుటుంబ సభ్యులు పోలూరు శ్రీనివాస రెడ్డి,హరినాథ్ చౌదరి, శ్రీకాంత్ చౌదరి, రాము చౌదరి, కిషోర్ చౌదరి ఉన్నారు.

కాలనీలో గృహాలను నిర్మించుకోవాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: మండలంలోని కరివేన గ్రామం నందు నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్, హౌసింగ్ స్టాఫ్ వర్క్ ఇన్స్పెక్టర్ లు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని తెలిపారు.సచివాలయం స్టాఫ్ఇంజనీరింగ్ అసిస్టెంట్,వాలుంటీర్స్ పాల్గొన్నారు.

పని తీరులో మార్పు రాకపోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీలను ఏర్పాటు చేశారు మీ నిర్లక్ష్యం వల్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తప్పవని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. గురువారం కొత్తపల్లి మండలంలోని కొక్కెరంచ నాగంపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యేకు ఎక్కువగా నూతన గృహాల మంజూరు సమస్యతోపాటు మరిన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లు విష్ణువర్ధన్ రెడ్డి చంద్రశేఖర్ యాదవ్ విజయకుమార్ మరెన్న ఎంపీడీఓ మేరీ తహసీల్దారు చంద్రశేఖర్ ఈఓపీఆర్డీ శ్రీనివాస్ నాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు రవి మద్దిలేటి సాయిరాం సుబన్న పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుని నియామకం

విశాలాంధ్ర-బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గ తెలుగు దేశం మైనార్టీ సెల్ కమిటీ నియమించినట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.కె.అబ్దుల్ సలాంను బనగానపల్లె



నియోజవర్గ అధ్యక్షునిగా,బాయకాటి హుస్సేన్, పసుపల మహమ్మద్,జమాల్ నుఉపాధ్యక్షులుగా,హుస్సేన్ భాషప్రధాన కార్యదర్శి మొత్తం 18 మంది టిడిపి పార్టీ మైనార్టీ సెల్ కమిటీ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు.

ఎంఈఓ బదిలీ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న రఘురామిరెడ్డి నంద్యాల జిల్లా కేంద్రంలోని సర్వ శిక్ష అభియాన్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులు గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయానికి అందాయి. ఈ మేరకు ఈయన ఇక్కడి నుండి రిలీవ్ అయ్యారు. ఈయన స్థానంలో చాగలమర్రి ఎంఈఓ అనురాధను ఉయ్యాలవాడకు ఇన్చార్జి ఎంఈఓగా నియమించారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 11, నవంబర్ 2022

రైతు సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం

విశాలాంధ్ర-మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఆయా గ్రామాల్లో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ ఆరోపించారు. గురువారం చట్టపల్లి మాధవరం రచుమారి కళ్ళు దేవ కుంట మంత్రాలయం సచివాలయంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ వీఆర్వోలకు వినతలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డివిజన్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని వారాల కింద కురిసినటువంటి వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని అలాగే ఆయా గ్రామాలలో నకిలీ విత్తనాలు స్వీట్స్ తీసుకుని పంటలు వేయడంతో ఘోరంగా రైతులు విఫలమయ్యారని నకిలీ విత్తనాలను అమ్ముతున్నటువంటి యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కల్పించిన అధికారులు పని కల్పించకపోవడంతో ఆయా గ్రామాల్లోని రైతులు వలసలు వెళుతున్నారని, సంబంధిత వ్యవసాయ అధికారులు అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సంబంధించిన అధికారులు వలసలు నివారించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనిదినాలు పెంచి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ఆంజనేయ గబ్రేలు హనుమంతు పాల్గొన్నారు.

25న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏఐవైఎఫ్ ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25వ తేదీన జరిగే పార్లమెంట్ మార్చ్ ను అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు ,కారుమంచి ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్నలు పిలుపునిచ్చారు .గురువారం సీఆర్ భవన్ నందు పార్లమెంట్ మార్చ్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను వారు విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంలో నరేంద్ర మోడీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే కూడా ఊడ గొడుతున్నారని వారు మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా యువకుల ఉపాధి పైన దెబ్బతీస్తున్నారని వారు మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని , కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలనికోరారు. విభజన నేపథ్యంలో తిరుపతి వెంకటేశ్వర

స్వామి సాక్షిగా నరేంద్ర మోడీ ఇచ్చిన ప్రత్యేక హెూదా హామీని అమలు చేయాలని ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా నుండి విద్యార్థి యువజన అధిక సంఖ్యలో పాల్గొని పార్లమెంట్ మార్చ్ ను జయప్రదం చేసి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా దేశ రాజధాని నగరంలో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న ,ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శరత్ ,నగర నాయకులు మునిస్వామి ,చంటి ,శ్రీనివాసులు ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. గురువారం పెద్దకడబూరులోని కురువ వీధిలో పంచాయతీ కట్ట నుంచి చింతల బావి వరకు పూడిక తీత పనులు చేయించారు. డ్రెయినేజీలలో పూడికతో నిండిపోవడంతో జేసిబితో పూడిక తీయించారు. స్పెషల్ డ్రైవ్ కింద గ్రామం అంతా ఈనెల ఆఖరి వరకు డ్రైనేజీలను శుభ్రం చేయించడం, శానిటైజేషన్ పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అమ్మ వృద్ధుల శరణాలయానికి చేయూత

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని మద్దూర్ నగర్ లో ఉన్న అమ్మ వృద్ధుల శరణాలయానికి డాక్టర్ శంకర్ శర్మ గురువారం చేయూతను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనీ వృద్ధుల శరణాలయానికి నిత్య అవసర సరుకులతో పాటు వంట సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను చూసుకున్నట్టుగానే శరణాలయాని సందర్శించి వృద్ధులకు తోడ్పాటు ఇవ్వాలినీ కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామల, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-సి.బెళగల్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలని ఆయన అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని బూరాన్ దొడ్డి గ్రామపంచాయతీ లోని మజారా గ్రామమైన కృష్ణ దొడ్డి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన శాసనసభ్యులు జరదొడ్డి సుధాకర్ కి వైఎస్ఆర్ పార్టీ నాయకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యే ముందుగా కృష్ణదొడ్డి గ్రామంలో కొండపై వెలసిన కోన వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని దర్శించుకున్నారు. ఎంపీపీ బొంతల మునెప్ప, కర్నూల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ఎం భాష, ఎంపీటీసీ సభ్యులు వీరన్న గౌడ్, యనగండ్ల తిమ్మప్ప, చింతమానుపల్లె మహానంది,బాయికాటి మద్దిలేటి,ఎంపీడీవో రాముడు, తహసిల్దార్ శివ శంకర్ నాయక్,హౌసింగ్ ఏఈ సుమంత్, వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్, సచివాలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి ... వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కర్నూల్ క్రైమ్ : వికటించిన వైద్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. నగరంలోని కొత్తపేట లో ఉన్న మెడికేర్ హాస్పిటల్ కు కొల్లాపూర్ కు చెందిన సుమంత్ (28) ను బుధవారం తీసుకువచ్చారు అతనికి బుధవారం సాయంత్రం 6:30 గంటలకు అపెండిక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. అర్ధరాత్రి 12 గంటలకు నొప్పి ఎక్కువ కావడంతో ఇంజక్షన్లు బాటిల్స్ చేయడంతో ఉదయం మృతి చెందాడు. దీంతో మృతుడు బంధువులందరూ మృతదేహం తీసుకొని హాస్పిటల్ ముందర ఆందోళన చేశారు. భార్య లావణ్య ఒక కుమారుడు ఉన్నారు మృతుడు కొల్లాపూర్ కు చెందిన వాడు స్వర్ణకారవత్తి చేస్తూ జీవించేవాడు.

మా గ్రామ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-మద్దికేర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని ఎడవల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ వాసులు కొత్త సిసి రోడ్డు కు ఉన్న అడ్డంకులను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీ శ్రీహరి కు వినిత పత్రం అందజేశారు. పంచాయతీ సెక్రెటరీ ఈ సమస్యను విని వెంటనే స్పందించి ఎడవల్లి ఎస్సీ కాలనీకి రావడం జరిగింది.వచ్చి రోడ్డుకు ఇరువైపులా ఉన్న సమస్యను పరిశీలించి సైడ్ కాలువలు వేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. పంచాయతీ సెక్రెటరీ శ్రీహరి సచివాలయం సెక్రెటరీ రేణుక ఎస్సీ కాలనీ నాయకులు మాజీ సర్పంచ్ దానవేంద్ర, ఓబులేసు, పెద్దన్న, రంగన్న, బాలప్ప, సురేషు, రమేష్, వీరాంజనేయులు, రంగన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్దికెర ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా నాగరాజు

విశాలాంధ్ర-మద్దికెర: మండల ఇన్‌ఛార్జ్ తాసిల్దారుగా నాగరాజు గురువారం బాధ్యతలను చేపట్టారు అయితే ప్రస్తుతం మద్దికెర తాసిల్దార్ గా ఉన్న నాగభూషణం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఉప తాసిల్దార్ గా ఉన్న

నాగరాజు ఇంచార్జ్ తాసిల్దార్ గా బాధ్యతలను చేపట్టారు.ఈసందర్భంగా రెవిన్యూ సిబ్బంది ఆయనను సన్మానించారు.అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ప్రజా సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ రవికుమార్,వీఆర్వోలు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల శ్రమదానం

విశాలాంధ్ర-మద్దికెర:మండల కేంద్రమైన మద్దికెర గ్రామ శివారులో గురువారం విద్యార్థులు శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ ప్రతిరోజు ఎం అగ్రహారం గ్రామం నుండి మద్దికేర గ్రామానికి మేము చదువుకోడానికి వస్తున్నామని అన్నారు అయితే మా రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఉండడంతో ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు ఇదే రహదారి వెంట మా గ్రామానికి చెందిన ఎంతోమంది ప్రజాప్రతినిధులు ప్రతిరోజు వెళ్తున్నారని అయితే వారెవరు తమకు పట్టనట్టు వ్యవహరించడంతో చేసేదేమీ లేక మేమే రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించుకున్నామన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని మేము ఆలోచించకుండా మేమే ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించుకున్నామన్నారు.

భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - వెల్దుర్తి : వైసీపీ నాయకులు ఇసుక, భూమాఫియా చేస్తున్నారని మండల తెదేపా నాయకులు బలరాం గౌడ్ పుల్లయ్య విమర్శించారు .స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భూమాఫియా చేస్తూ భూములను ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. చెరుకులపాడు గ్రామంలో ఇసుకను తరలిస్తున్నారని పేర్కొన్నారు . కార్యక్రమంలో బోగోలు సర్పంచి అమర్నాథ్ గౌడ్ తెదేపా నాయకులు జయరాముడు, వీరభద్రుడు ,రామచంద్ర నాయుడు, సుధాకర్ గౌడ్, వెంకట్రాముడు, ఐజయ్య బజారి తదితరులు పాల్గొన్నారు

వాల్మీకుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వాల్మీకి, బోయ సంఘం నాయకులు గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ క్రాంతి నాయుడు విలేకరులకు తెలిపారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో వాల్మీకి బోయ సంఘం గౌరవ అధ్యక్షులు హనుమంతు నాయుడు, భ్రమరాంబ, జిల్లా అధ్యక్షులు అర్జున్, బాబు నాయుడు, ఎల్లార్తి మహేష్ పాల్గొన్నారు.

జీవో 21ను రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జీఓ నెం 21ని రద్దుచేయాలని ఏపీ ఆటో వర్కర్స్ అండ్ డ్రైవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలుచేపట్టారు. ఇందులో భాగంగా గురువారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. .ఈ ధర్నా కార్యక్రమానికి నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్స్ మునెప్ప ,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ఈశ్వర్ ,ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ కార్యదర్శి జి చంద్రశేఖర్ ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు హాజరై ప్రసంగించారు .ఈ సందర్భంగా ఎస్ మునప్ప మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించంలో విఫలం చెందాయని విమర్శించారు రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేసిన జీవో నెంబర్ 21 ప్రకారం ఇన్సూరెన్స్ లేకుంటే గతంలో 1000 రూపాయలు జరిమానా ను 5000 పొల్యూషన్ కు 1000 నుండి 2000 డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే 1000 నుండి 5 వేల వరకు ఆటో పర్మిట్ లేకుంటే 200 నుండి పదివేల వరకు ఎఫ్ సి కి 2000 నుండి 5000 చలానా రేట్లు పెంచారు అందుకే ఆటో కార్మికులు కు శాపంగా మారిన 21 నెంబర్ జీవో రద్దుచేసి పాత జరిమానాలను కొనసాగించాలని ఇప్పటివరకు ఉన్న పెండింగ్ ఈ చలానాలను రద్దుచేసి పోలీసుల వేధింపులు ఆపాలని వారి డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు రాము, ఆర్ ఈశ్వర్ రెడ్డి, జయరాం రెడ్డి ,శీను ,అబ్బాస్ ,సోమన్న ,వెంకటేష్ ,ఎల్లప్ప ,సురేష్ ,ఆనందు ,రేణుక ,నల్లన, ఇర్మియ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : గురువారం ఏఐటీయుసి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు విన్నత పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .కర్నూల్ స్టాండ్ కే సురేష్ ,రత్నపల్లి స్టాండ్ అబ్దుల్లా ,అమీర్ ,మహేష్, షేక్షావలి ,మద్ది, బాలు ,వెంకటేష్, కృష్ణ సూర్య గౌడ్ మాదయ్య ముత్యాలరాజు మినీ ఆటో స్టాండ్ బాలరాజ్ సురేంద్ర రాజేష్ బలరాం లద్దగిరి స్టాండ్ చాకలి మాధవస్వామి చాంద్ బాషా చాకలి రాము అలుగుండు స్టాండ్ మధు కృష్ణ కర్నూల్ స్టాండ్ చెరకులపాడు కోడుమూరు స్టాండ్ మొదలగు కార్మికులు పాల్గొని

కోడుమూరు :ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించి,ఆటో డ్రైవర్స్ పాలిట శాపంగా మారిన జీవో 21 వెంటనే రద్దు చేయాలని ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మధు ఏఐటీయూసీ తాలూక ప్రధాన కార్యదర్శి రాజులు డిమాండు చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మునిస్వామి,ఆటో యూనియన్ నాయకులు ఎలారాముడు,వీరన్న, దాసు,మధు తదితరులు పాల్గొన్నారు

దేవనకొండ రూరల్ : జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఏఐటీయూసీ మండలం గౌరవ అధ్యక్షులు ఎం. నరసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి. రాజన్న, వై. రంగయ్య లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు వై. మధు బాబు అధ్యక్షతన తహాశీల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆటో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని (ఆర్ఐ) రెవెన్యూ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్ కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐటియుసి, ఆటో యూనియన్ మండల నాయకులు విజయ్ కుమార్, ఉస్మాన్, శ్రీ రంగడు, ఆటో శంకర్, నరేష్, బాలాజీ,పాల రవి పాల్గొన్నారు.

పత్తికొండ: ఆటో యూనియన్ కార్మికుల పాలిట శాపంగా ఉన్న జీవో నెంబర్ 21 ని తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ అనుబంధం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, గౌరవ అధ్యక్షులు మాదన్న, ఆటో యూనియన్ నాయకులు రాజప్ప, రవి, ఉచ్చన్న, నెట్టికల్, రాజు, రాజేష్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : జీఓ నెంబరు 21ని రద్దుచేయాలని ఏఐటీయూసీ తాలూకా గౌరవాధ్యక్షులు సత్య న్న, కార్యదర్శి యెస్.బాలరాజులు అన్నారు. గురువారం ఎమ్మిగనూరు తహాశీల్దార్ కార్యాలయం నందు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భముగా ఏఐటీయూసీ తాలూకా గౌరవాధ్యక్షులు సత్య న్న, కార్యదర్శి యెస్.బాలరాజు లు మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ నెంబర్ 21ని తీసుకొచ్చి ఆటో కార్మికుల పొట్ట కొట్టడము మనుకోవాలన్నారు. తిమ్మగురుడు,కేసి.జబ్బర్, ఆటోకార్మికులు వీరాంజీగౌడ్, ఉరుకుందు, నరసిములుగౌడ్,నర్సింహులు గౌడ్, రామలింగ, వీరేంద్ర, బజారి,వీరేశ్, రంగస్వామి,నాయుడు, యల్లప్ప,దుర్గప్ప,సాలో శేఖర్, నరసిములు, రామంజి, నతనియోలు పాల్గొన్నారు.

గ్రామాల వైపు కన్నెత్తి చూడని తహశీల్దార్

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పర్యటించి పరిష్కరించడంలో తాసిల్దార్ వైఫల్యం చెందారని గ్రామీణ ప్రజలు విమర్శిస్తున్నారు.గురువారం అవసరాల నిమిత్తం గ్రామీణ ప్రజలు తాసిల్దార్ కార్యాలయానికి వస్తే అక్కడ తాసిల్దార్ లేకపోవడంతో నిరుత్సాహానికి గురై,తాసిల్దార్ కి ఓ బాధితుడు ఫోన్ చేసి సంతకం కావాలని అడిగినప్పటికీ ఏం మీరు చెప్పినప్పుడే నేను సంతకం చేయాలా మాకు పనులు ఉండవా అంటూ అవాకులు చివాకులు పెట్టి ఆ బాధితున్ని భయాందోళనకు గురిచేసింది. తాసిల్దార్ ఏనాడైనా గ్రామాల్లో పర్యటించారా ఎందుకు పర్యటనకు రావడం లేదంటూ గ్రామీణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పర్యటించే ఓపిక లేకనా.. గ్రామాలకు వెళితే గుంతలుగా ఏర్పడ్డ రోడ్లలో ప్రయాణం చేయాలంటే అలసట వస్తుందని భయమా..? అయితే ప్రజలు కిలోమీటర్లలో ఆటోలలో,ద్విచక్ర వాహనాలలో తాసిల్దార్ తో అవసరాల నిమిత్తం పట్టణానికి వస్తున్న సామాన్య ప్రజలు ఇబ్బందులు పడితే పర్వాలేదా అంటూ ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. తాసిల్దార్ కార్యాలయంలో ఏ అప్లికేషన్ పైన సంతకం అవసరమైన తాసిల్దార్ అటెండర్ కు చేయి తడిపితే తప్ప సంతకాలు కావంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.మరో బాధితుడు ఓ అప్లికేషన్ పైన తాసిల్దార్ సంతకం అవసరమని వస్తే ఇన్చార్జి తాసిల్దార్ మాదిరిగా అటెండర్ దురుసు ప్రవర్తనను చాటుకున్నారని కార్యాలయావరణంలో బాధితుడు నూరారు మంది చూస్తుండగా గట్టిగానే అటెండర్ పై మండిపడ్డారు. అటెండర్ ఫుల్ పవర్ ప్రవర్తిస్తున్నాడంటే తాసిల్దార్ ప్రోత్సలం తప్పకుండా ఉంటుందంటూ ప్రజలు ద్వారా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తాసిల్దార్ నిర్లక్ష్యం వలెనే రెవిన్యూ అధికారులకు దోచుకున్న వారికి దోచుకున్నంత అన్న చందంగా నిలువెత్తు అద్దం పట్టినట్టు కనిపిస్తుంది. ఇటువంటి అధికారులపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-కోసిగి : రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు నారాయణ జూనియర్ కాళశాలలో చదువుతున్న విద్యార్థిని భాగ్యమ్మ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వలి అభినందించారు.కర్నూలు జిల్లాలో అక్టోబర్ నెలలో జరిగిన ఖో ఖో సెలక్షన్లు నారాయణ జూనియర్ కాలేజీ సెకండ్ ఇయర్ విద్యార్థిని విశేష ప్రతిభ కనబరిచి,కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రకాశం జిల్లా లోని ఈదర లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలలో పాల్గొంటుందనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ హుసేనయ్య, డైరెక్టర్ చౌడయ్య, వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, పీడీ బాలకృష్ణ, అధ్యాపకులు కాదయ్య ,ఇస్మాయిల్, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

పాఠశాల ఆధునీకరణకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలో అదనపు తరగతి గదిలో నిర్మాణం కోసం శంకుస్థాపన గురువారం పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. నగర మేయర్ బీవై.రామయ్య ,డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక స్థానిక వార్డ్ కార్పొరేటర్ గాజుల శ్వేతారెడ్డి, కవినాథ్ రెడ్డి,కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు సాపురు మాధురి,మిద్దె చిట్టెమ్మ, కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్ రెడ్డి,దండు లక్ష్మీకాంత్ రెడ్డి,నారా యణరెడ్డి,ఎరుకల వెంకటేశ్వర్లు,విక్రమ సింహా రెడ్డి, మైతాపు నరసింహులు,షరీఫ్,మాజీ సర్పంచ్ శ్రీదర్ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి,దిశ కమిటీ మెంబర్ రాజు, పెద్దన్న, పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గోనెగండ్ల: ఏపియుడబ్ల్యుజే ఆధ్వర్యంలో నూతన కమిటీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా జిల్లా నాయకులు,శ్రీనివాసులు, పరమేష్,భాష,జాల్వాడి భాష,నూర్ అహ్మద్,తాలుకా నాయకులు రామకృష్ణ, సోమన్న,లు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గోనెగండ్లలో జర్నలిస్టు లకు ఇంటి స్థలాల

పట్టాలు విషయం, అలాగే జర్నలిస్టు లకు సామాజిక పింఛన్ ఇవ్వలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ స్కూల్ లో చదువుకోవడానికి 60% రాయతీ కల్పిస్తున్నారు. అలాగే ప్రవేట్ ఆసుపత్రి కి వైద్యం చేయంచు కోవాలంటే జర్నలిస్టుల కు వైద్యం 50%కల్పింస్తున్నారు. జర్నలిస్టులు ఐక్యత ఉండి సమస్య లు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నందవరం అధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి, ఎమ్మిగనూరు నాయకులు రాజు,

నూతన కమిటీ : గౌరవ అధ్యక్షులు,పి.మధు ,జి.కిరణ్ కుమార్, గోనెగండ్ల అధ్యక్షులు నగిరి అక్బర్ వలి, ఉపాధ్యక్షులు ఏ. కరుణాకర్ ,ప్రధాన కార్యదర్శి ఏ.ఈశ్వర్, సహాయ కార్యదర్శి ఎన్ ఎం డి షఫీ, కోశాఆధికారి ఎన్ వి బాబునాయుడు, ఆర్గనైజేషన్ కార్యదర్శి కడియాల వెంకటేశ్వర్లు, కట్టుబడి ఖలీల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

12న జిల్లా కౌన్సిల్

విశాలాంధ్ర -కర్నూలు : 12న ఎస్టీయూ కర్నూలు జిల్లా కౌన్సిల్‌సమావేశం శనివారం నాడు స్థానిక సలాం ఖాన్ ఎస్ .టి .యు భవనం నందు ఉదయం 10 గంటలకు జరుగునని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. గోకారి టి.కే జనార్ధన్ లు ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్. సాయి శ్రీనివాస్ , తిమ్మన్న హాజరవుతారని తెలిపారు.

గౌ॥ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్
డోను నందు
OS No. 235/2022

కె.జగదీష్ ..వాదీ

v/s

A.సోమిరెడ్డి s/o మద్దయ్య,
R/o సీసంగుంతల గ్రామం,
డోను మండలం, కర్నూలు జిల్లా ...ప్రతివాదీ

ప్రతివాదికి సమన్లు

పై దావా నందు వాది తన బాకీ రాబట్టు నిమిత్తం మీపై నా పైకోర్టు నందు దావా దాఖలు చేసి యున్నారు. కోర్టు వారు పలుమార్లు సమన్లుపంపిన మీరు తీసుకోనందున ,పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా మీ హాజరు కోరి 18-11-2022న పై కోర్టు నందు వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన మీరు గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకేమైనా అక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోగలరు. లేని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానం చేయుబడునని తెలియజేయుటమైనది.

వాయిదా 18-11-2022

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బి. భాస్కర్,
వాది యొక్క వకీలు, డోన్

గౌ॥ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్
డోను నందు
OS No. 233/2022

కె.శివా రెడ్డి ..వాదీ

v/s

A.సోమిరెడ్డి s/o మద్దయ్య,
R/o సీసంగుంతల గ్రామం,
డోను మండలం, కర్నూలు జిల్లా .... ప్రతివాదీ

ప్రతివాదికి సమన్లు

పై దావా నందు వాది తన బాకీ రాబట్టు నిమిత్తం మీపై నా పైకోర్టు నందు దావా దాఖలు చేసి యున్నారు. కోర్టు వారు పలుమార్లు సమన్లుపంపిన మీరు తీసుకోనందున ,పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా మీ హాజరు కోరి 18-11-2022న పై కోర్టు నందు వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన మీరు గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకేమైనా అక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోగలరు. లేని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానం చేయుబడునని తెలియజేయుటమైనది.

వాయిదా 18-11-2022

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బి. భాస్కర్,
వాది యొక్క వకీలు, డోన్

గౌ॥ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్
డోను నందు
I.A.No : 594/2022 OS No. 235/2022

కె.జగదీష్ ..అర్జీదారు

v/s

A.సోమిరెడ్డి s/o మద్దయ్య,
R/o సీసంగుంతల గ్రామం,
డోను మండలం, కర్నూలు జిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు నోటీసు

మీ పైన అర్జీదారు తన బాకీ రాబట్టు నిమిత్తం మీ స్థిరాస్తిని జప్తు కోరి అర్జీ దాఖలు చేసి యుండి కోర్టు నుండి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ మీరు తీసుకోనందున,పత్రిక ముఖంగా తమరికి తెలియజేయునది ఏమనగా.. మీ హాజరు కోరి 18-11-2022న వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదీన పై కోర్టు నందు మీరు కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై మీకేమైనా అక్షేపణలో ఉన్న ఎడల తెలుపగలరు. లేని పక్షంలో మీ పరోక్షమున తీర్మానం చేయు గలరని తెలియజేయడమైనది...

షెడ్యూలు

కర్నూలు (జిల్లా) డివిజన్,డోను సబ్ డివిజన్, ఉంగరానిగుండ్ల మజరా గ్రామం సీసంగుంతల గ్రామము, సర్వేనెంబర్ నందు 51-B-3A విస్తీర్ణం య 9.59 సెంట్లు. య 4-40 సెంట్లు మాత్రమే...

హద్దులు:
తూర్పు: అలమద్దయ్య గారి భూమి
పడమర: అలామాధవ స్వామి గారి భూమి
ఉత్తరం: వంక
దక్షిణం: ఓదూరి శ్రీరాములు గారి భూమి
ఈ హద్దులకు లోనైన భూమి మాత్రమే...

వాయిదా 18-11-2022

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బి. భాస్కర్,
అర్జీదారు యొక్క వకీలు, డోన్

గౌ॥ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్
డోను నందు
I A No : 597/2022 OS No. 233/2022

కె.శివా రెడ్డి ..అర్జీదారు

v/s

A.సోమిరెడ్డి s/o మద్దయ్య,
R/o సీసంగుంతల గ్రామం,
డోను మండలం, కర్నూలు జిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు నోటీసు

మీ పైన అర్జీదారు తన బాకీ రాబట్టు నిమిత్తం మీ స్థిరాస్తిని జప్తు కోరి అర్జీ దాఖలు చేసి యుండి కోర్టు నుండి పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ మీరు తీసుకోనందున,పత్రిక ముఖంగా తమరికి తెలియజేయునది ఏమనగా.. మీ హాజరు కోరి 18-11-2022న వాయిదా వేసి ఉన్నారు. కావున పై తేదీన పై కోర్టు నందు మీరు కానీ మీ వకీలు ద్వారా కానీ హాజరై మీకేమైనా అక్షేపణలో ఉన్న ఎడల తెలుపగలరు. లేని పక్షంలో మీ పరోక్షమున తీర్మానం చేయు గలరని తెలియజేయడమైనది...

షెడ్యూలు

కర్నూలు (జిల్లా) డివిజన్,డోను సబ్ డివిజన్, ఉంగరానిగుండ్ల మజరా గ్రామం సీసంగుంతల గ్రామము, సర్వేనెంబర్ నందు 51-B-3A విస్తీర్ణం య 9.59 సెంట్లు. య 4-40 సెంట్లు మాత్రమే...

హద్దులు:
తూర్పు: అలమద్దయ్య గారి భూమి
పడమర: అలామాధవ స్వామి గారి భూమి
ఉత్తరం: వంక
దక్షిణం: ఓదూరి శ్రీరాములు గారి భూమి
ఈ హద్దులకు లోనైన భూమి మాత్రమే...

వాయిదా 18-11-2022

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

బి. భాస్కర్,
వాది యొక్క వకీలు, డోన్